“రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రుకూ నుండి తన నడుమును పైకి లేపునపుడు ఇలా పలికినారు “సమి’అల్లాహు లిమన్ హమిదహ్

ఇబ్న్ అబీ ఔఫా రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రుకూ నుండి తన నడుమును పైకి లేపునపుడు ఇలా పలికినారు “సమి’అల్లాహు లిమన్ హమిదహ్, అల్లాహుమ్మ, రబ్బనా లకల్ హందు, మిల్’అస్సమావాతి, వ మిల్ అల్ అర్ధి, వ మిల్ అమా షి’త
మిన్ షైఇన్ బ’ద్” (తనను స్తుతించిన వారి స్తోత్రములను అల్లాహ్ విన్నాడు. ఓ అల్లాహ్!
మా ప్రభువా! సకల స్తోత్రములూ నీ కొరకే, ఆకాశాన్ని నింపినంత, భూమిని నింపినంత మరియు ఆ తర్వాత నీవు కోరుకున్నంత స్తోత్రం నీకొరకే).” [ప్రామాణికమైన హదీథు] [ముస్లిం నమోదు చేసినారు:]

పలికేవారు “సమి’అల్లాహు లిమన్ హమిదహ్”; (అల్లాహ్ తనను స్తుతించిన వాని స్తోత్రములను విన్నాడు); అంటే ఎవరైతే సర్వోన్నతుడైన అల్లాహ్ ను స్తుతిస్తాడో, అతని ప్రార్థనలకు అల్లాహ్ స్పందిస్తాడు, అతని స్తోత్రములను స్వీకరిస్తాడు మరియు అతనికి ప్రసాదిస్తాడు అని అర్థం. తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ పదాలతో అల్లాహ్’ను స్తుతించేవారు “అల్లాహుమ్మ, రబ్బనా లకల్ హంద్, మిల్ అస్సమావాతి, వ మిల్ అల్ అర్ది, వ మిల్ అమా షి’త మిన్ షఇన్ బ’దు” (ఓ అల్లాహ్! మా ప్రభువా! సకల స్తోత్రములూ నీకొరకే, ఆకాశాన్ని నింపినంత, భూమిని నింపినంత మరియు ఆ తర్వాత నీవు కోరుకున్నంత స్తోత్రం నీకొరకే). స్తోత్రము – దానితో ఆకాశాలు నిండిపోయేటంత, భూమి అంతా నిండి పోయేటంత, ఆ రెంటి మధ్యనున్న దంతా ఆ స్తోత్రముతో నిండిపోయేటంత – ఆ తరువాత అల్లాహ్ ఆ మొత్తాన్ని తాను దేనితో నింపాలని తలిస్తే దానితో నింపుతాడు.

http://www.sunnah.global/hadeeth/te/show/65101